# తక్కువ ఖర్చులతో చైనాలో వైద్య కోర్సులు

**విదేశాలకు వెళ్లి ఎం.బి.బిఎస్. వంటి ఉన్నత వైద్య కోర్సులను అభ్యసించాలనుకునే వారికి పరిపూర్ణ సమాచారం తెలియాలి. కోర్సులను ఆఫర్ చేసే సంస్థలను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎం.సి.ఐ.) గుర్తించి ఉండాలి. ఇలాంటి తరుణంలో విదేశీ వైద్య చదువుల సమాచారాన్ని భారతీయులకు అందించడానికి ముందుకు వచ్చింది 'మెడికో అబ్రాడ్.'**



యూరప్‌లోను, చైనాలోను గల చాలా విదేశీ మెడికల్ యూనివర్సిటీలోని అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను భారతీయ విద్యార్థుల చెంతకు చేరుస్తోంది మెడికో అబ్రాడ్. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చే సమాచారంతో ప్రతి సంవత్సరం ఎంతో మంది ఉక్రెయిన్, బెలారస్, కిర్గిస్థాన్, చైనా మొదలైన దేశాలకు వెళ్తున్నారు. ఈ దశలో వీరికి తగు సమాచారాన్నిస్తోంది మెడికో అబ్రాడ్. చైనా తన ప్రఖ్యాత కాలేజీలలో వైద్య కోర్సులలో చేరడానికి విదేశీ విద్యార్థులకు అధిక అవకాశాలు కల్పిస్తోంది. గ్రాడ్యుయేట్, పోస్ట్ - గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తి చేయడానికి ఖర్చు కూడా 8 నుంచి 10 లక్షల రూపాయల మధ్యే ఉంటోంది. దీనివల్ల సామాన్యులు కూడా చైనా మెడికల్ కాలేజీల వైపు మొగ్గు చూపుతున్నారు.

యూరప్, చైనా దేశాల్లో మెడికల్ కాలేజీల్లో గల సీట్లు, ఫీజులు ఇతర వివరాలను మెడికో అబ్రాడ్.. వెబ్‌సైట్‌లో ఉంచింది.

## డలియాన్ మెడికల్ వర్సిటీ

చైనాలో గల కొన్ని ఉన్నత స్థాయి వైద్య కళాశాలలు ఎం.బి.బిఎస్. కోర్సులో ప్రవేశానికి విదేశీ విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి. వీటిలో చైనా రాజధాని బీజింగ్‌కు అతి సమీపంలో గల డలియాన్ అనే అంతర్జాతీయ ప్రాముఖ్యం గల నగరంలో ఏర్పడిన **'డలియాన్ మెడికల్ యూనివర్సిటీ'** ఒకటి. పి.జి. స్థాయి వైద్య విద్యకు ఈ వర్సిటీ అంతర్జాతీయంగా ప్రముఖంగా గుర్తింపు పొందింది. డలియాన్ వైద్య విశ్వవిద్యాలయం 1947లో స్థాపితమైంది. లిబరేటెడ్ చైనాలో నెలకొల్పిన మొదటి రెగ్యులర్ మెడికల్ వర్సిటీ ఇదే కావడం ఒక విశేషం.

## మెడికో అబ్రాడ్‌తో టై- అప్

భారత్ నుంచి విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికి డలియానా వర్సిటీ మెడికో అబ్రాడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. తదనుగుణంగా మెడికో అబ్రాడ్ సంస్థ ఈ వర్సిటీకి భారత్‌లో పూర్తి అధికార ప్రతినిధిగా పనిచేస్తోంది.

**వర్సిటీలో ప్రత్యేక సబ్జెక్టులతో పి.జి. కోర్సులను నిర్వహిస్తున్నారు. 1. బేసిక్ మెడిసిన్ 2. క్లినికల్ మెడిసిన్** అనే రెండు విభాగాలలో కోర్సులు ఉన్నాయి. కాల పరిధి 3 సంవత్సరాలు. మొత్తం కోర్సు వ్యవధి 5 సంవత్సరాలు. ఏడాదిపాటు చేయాల్సిన ఇంటర్న్‌షిప్‌ను భారత్‌లోనైనా చేయవచ్చు.( ఇంగ్లీష్ మీడియం.) మొదటి 3 నెలలు లాంగ్వేజ్ శిక్షణ తరగతులు ఉంటాయి. ప్లాస్టిక్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ విభాగం ఈ వర్సిటీకే ప్రత్యేకంగా నిలిచింది. 35 స్పెషలైజేషన్లతోపాటు సర్జికల్ కాస్మెటాలజీ,న్యూరోసైకియాట్రీ వంటి అరుదైన విభాగాలు ఉన్నాయి.

ఇతర సమాచారానికి : Medico Abroad, B-56 Journalist's colony, Jubilee Hills, Hyd
Ph:94416 73620, 040-55106668
www.medico-abroad.com